బాధిత కుటుంబానికి మంత్రి పరామర్శ

వనపర్తి రూరల్, నవంబర్ 13: మండలంలోని చిమనగుంటపల్లిలో కుమ్మరి ఆనంద్ మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మంత్రి నిరంజన్‌రెడ్డి సోమవారం మృతుడి నివాసానికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివార్పించారు. బాధిత కుటుంబానికి మనోధైర్యాన్నిచ్చి అండగా ఉంటామన్నారు. కుటుంబ సభ్యులకు పరామర్శించారు. అనంతరం అదే గ్రామంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన మేడమాని నాగరాజును పరామర్శించారు. మంత్రి వెంట సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

కాళోజీకి ఘననివాళి

నివాళులర్పిస్తున్న టీజేఏసీ నాయకులు

వనపర్తి టౌన్, నవంబర్ 13: తెలంగాణ వైతాళికుడు కాళోజీ నారాయణ రావు వర్ధంతిని జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో టీజేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీజేఏసీ చైర్మన్ రాజారాంప్రకాశ్ మాట్లాడుతూ తెలంగాణలో జరుగుతున్న దోపిడి, ఆస్తిత్వం, తాడిత, పీడిత ప్రజల ఆవేదన, అవినీతి, అసమానతలను ఎలుగెత్తి చాటారని కొనియాడారు. ఒక సిరాచుక్క లక్ష మెదళ్ల కదలిక అని నినదించిన ప్రజాకవి కాళోజి అన్నారు. పుట్టుక నీది చావు నీది బతుకంతా దేశానిదేనని కాళోజి నారాయణరావు స్ఫూర్తితో తెలంగాణ హక్కుల సాధన కోసం పోరాడాలని గుర్తుచేశారు. కార్యక్రమంలో కవి గాయకులు గిరిరాజాచారి, నాయకంటి నర్సింహశర్మ, గంధం నాగరాజు, మండ్ల దేవన్న, వెంకటస్వామి, ఖాదర్‌పాషా, రాబర్ట్, ఏసేపు తదితరులు ఉన్నారు.

గులాబీగూటికి తాపీకార్మికులు

గోపాల్‌పేట, నవంబర్ 13: మండలంలోని పొల్కెపహాడ్‌కు చెందిన తాపీ కార్మికులు 100మంది ఆదివారం మంత్రి నిరంజన్‌రెడ్డి నివాసంలో నియోజకవర్గ బీఆర్ఎస్ ఎన్నికల సమన్వయకర్త వంగూరు ప్రమోద్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యమని, అన్నివర్గాల ప్రజలను ఆదుకుంటున్న సీఎం కేసీఆర్ సర్కార్ వెంటే ఉండేందుకు పార్టీలో చేరినట్లు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో బంగారయ్య, కాంతయ్య, మల్లేశ్, పుల్లయ్య, మోహన్, యాదగిరి, మైబూస్, లక్ష్మయ్య, తిరుపతయ్య, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

ప్రమోద్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన పొల్కెపహాడ్ తాపీ కార్మికులు

స్నేహితుడికి ఆర్థికసాయం

గోపాల్‌పేట, నవంబర్ 13: మండల కేంద్రానికి చెందిన బత్తుల శివశంకర్ యాదవ్ ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై గాయపడ్డాడు. సోమవారం అతడితో పాటు చదువుకున్న పదో తరగతి (2009) బ్యాచ్‌కు చెందిన తోటి స్నేహితులు ఆర్థిక సాయం అందజేశారు. శివశంకర్ ఇంటి వద్దకు వెళ్లి గాయపడ్డ స్నేహితుడిని పరామర్శించారు. వైద్యఖర్చుల కోసం రూ.29,100 ఆర్థిక సాయం అందజేశారు.

శివశంకర్‌యాదవ్‌కు ఆర్థిక సాయం అందజేస్తున్న స్నేహితులు

16న గ్రామాల్లో మంత్రి ఎన్నికల ప్రచారం

ఖిల్లాఘణపురం, నవంబర్ 13: రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని వివిధ గ్రామాల్లో వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాళ్లకృష్ణయ్య సోమవారం ప్రకటనలో తెలిపారు. 16న సల్కెలాపూర్ 7గంటలకు ఎన్నికల ప్రచారం ప్రారంభం కాగా.. మామిడిమాడ, పర్వతాపూర్, అప్పారెడ్డిపల్లి, మల్కిమియాన్‌పల్లి, ఈర్లతండా, అల్లమాయిపల్లి, రోడ్డుమీదితండా, తిరుమలాయపల్లి, మొగిలికుంటతండా, కమాలుద్దీన్‌పూర్, అంతాయపల్లి, ఆగారం, మహ్మదుస్సేన్‌పల్లి, గట్టుకాడిపల్లి, వెంకటాంపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు. మంత్రి ఎన్నికల ప్రచారానికి మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ముమ్మరంగా ఎక్సైజ్ దాడులు

నాగర్‌కర్నూల్, నవంబర్ 13: ఎన్నికల కోడ్ వచ్చిన నాటి నుంచి జిల్లాలో ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో ముమ్మరంగా దాడులు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి ఫయాజుద్దీన్ తెలిపారు. ఎన్నికల్ కోడ్ నాటి నుంచి జిల్లాలోలని వివిధ ప్రాంతాల్లో దాడులు నిర్వహించి 202 గుడుంబా కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు.

పట్టణాలు, గ్రామాల్లో దీపావళి సందడి

వనపర్తి రూరల్ నవంబర్ 13: దీపావళి అనగానే ఇంటింటా దీపకాంతుల వెలుగులు, నోములు, టపాసుల మోతలు గుర్తుకొస్తాయి. పట్టణాలతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల్లో సందడి ఉండడంతో దీపావళిని మరింత ఉత్సాహంగా జరుపుకొన్నారు. చిన్నాపెద్ద కలిసి ప్రతిఇంట్లో పటాకులు కాల్చారు.

శ్రీరంగాపురంలోని ఆదిబసవన్న ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

ఆలయాల్లో అమావాస్య పూజలు

పెబ్బేరు, నవంబర్ 13: అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని పెబ్బేరు మండలంలోని ఆంజనేయస్వామి ఆలయాలు సోమవారం భక్తులతో కిటకిటలాడాయి. దీపావళి పర్వదినానికి తోడు అమావాస్య తోడు కావడంతో ఆలయాల్లో విశేష పూజలు నిర్వహించారు. ఈ ప్రాంతంలో ప్రసిద్ధి చెందిన పాతపల్లి వద్దనున్న చింతలకుంట ఆంజనేయస్వామి ఆలయంతోపాటు పెబ్బేరులోని వీరంపేట, మిట్ట ఆంజనేయస్వామి, చెలిమిల్లలోని వేణుగోపాలస్వామి ఆలయాలను భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదాలు అందజేశారు.

పటాకులు కాలుస్తున్న చిన్నారి

వీరభద్రస్వామి ఆలయంలో

ఖిల్లాఘణపురం, నవంబర్ 13: మండల కేంద్రంలోని ఘనలింగేశ్వర భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంలో సోమవారం అమావాస్యను పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు, అర్చకులు స్వామివారికి అర్చనలు, అభిషేకాలు తదితర పూజలు నిర్వహించారు. అమావాస్యను పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం దాతల సహకారంలో ఆలయ ఆవరణంలో నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

ఆది బసవన్న ఆలయంలో..

శ్రీరంగాపురం, అక్టోబర్ 13: మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన ఆది బసవన్న ఆలయంలో అమావాస్యను పురస్కరించుకొని శివుడికి ప్రత్యేక పూజలు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉదయం ఆలయంలో శివుడికి పంచామృతంతో అభిషేకం నిర్వహించి మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ వినీలారాణి, నాయకులు కుర్మయ్య, వార్డు సభ్యులు, కమిటీ సభ్యులు శివ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పాతపల్లి ఆంజనేయస్వామి గుడిలో అర్చకుల ప్రత్యేక పూజలు

ఖిల్లా: అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై ' 1 ' లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి.

Cont. 7799955358, 7799955357

NT-MBNR

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో పండ్లులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లను 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.

NT-314452

PLOT FOR SALE

★ EMI Plots in Jadcherla, MUDA Approved Layout గజం: రూ. 8,000/-లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో, రూ. 10,000/-కే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి॥. 7780483434.

NT-314453

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794